క్లుప్తంగా

పత్తి పంటల పరిశీలన



పత్తిపంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

జగిత్యాల అగ్రికల్చర్: జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం బుధవారం బుగ్గారం, ధర్మపురి మండలాల్లో రైతులు సాగు చేసిన పత్తిపంటను పరిశీలించారు. పత్తి పంటలో రసం పీల్చే పురుగుల బెడద ఎక్కువగా ఉందని గుర్తించి నివారణకు పిచికారీ చేసే మందులపై వివరించారు. శాస్త్రవేత్తలు బలరాం, గోన్యనాయక్, రజినికాంత్, స్వాతి, రవళి, ఏఈవో సమత పాల్గొన్నారు.

నేడు బీజేపీ కృతజ్ఞత సభ

మెట్‌పల్లి: పసుపు బోర్డు ఏర్పాటుకు కృషిచేసిన ఎంపీ అర్వింద్‌కు కృతజ్ఞతగా పట్టణంలోని వెంకట్‌రెడ్డి గార్డెన్‌లో గురువారం ప్రత్యేక సభను నిర్వహిస్తున్నామని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ తెలిపారు. బుధవారం పార్టీ ముఖ్య నాయకులతో వారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎన్నికల్లో బోర్డు ఏర్పాటు చేస్తానని పసుపు రైతులకు ఇచ్చిన హామీని ఎంపీ నిలబెట్టుకున్నారన్నారు. ఇందుకు పార్టీ ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ ఏర్పాటు చేస్తున్నామని, నాయకులతో పాటు రైతులు తరలిరావాలని కోరారు.

నియామకం



మనోజ్‌గౌడ్

కొండగట్టు(చొప్పదండి) : మోకు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మల్యాల మండలం కొండగట్టుకు చెందిన ఓల్లాల మనోజ్‌గౌడ్‌ను నియమించినట్లు బుధవారం రాష్ట్ర అధ్యక్షుడు అమరవేని నర్సాగౌడ్ తెలిపారు. అనంతరం అధ్యక్షుడితో పాటు ఇతర నాయకులకు మనోజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బతుకమ్మ చీరల పంపిణీ

కొండగట్టు(చొప్పదండి): మండలంలోని నాచుపెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.1800 మందికి గాను దాదాపు 500 మందికి పైగా చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్ లక్ష్మీ కాంతాచారి, సిబ్బంది హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక

జగిత్యాల: జిల్లా పెరిక కుల సంఘం యూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి లింగారెడ్డి తెలిపారు. గౌరవాధ్యక్షుడిగా వేణుగోపాల్, జిల్లా యూత్ ప్రెసిడెంట్‌గా మంచాల అంజి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అజయ్, యూత్ వైస్ ప్రెసిడెంట్‌గా మహేశ్, మొగిలి, శ్రీధర్, శ్రీనివాస్, అంజి, జనరల్ సెక్రటరీలుగా వెంకటేశ్, నరేశ్, మహేశ్, కోశాధికారిగా శ్రీనివాస్, జగిత్యాల, మల్యాల, వెల్గటూర్, బీర్‌పూర్ అధ్యక్షులుగా శ్రీనివాస్, తిరుపతి, మనోహర్, రాజ్‌కుమార్‌ను ఎన్నుకున్నారు.

ఇళ్ల పట్టాలివ్వాలని ప్రచారం

కోరుట్ల: కోరుట్లలోని జంబిగద్దె ప్రభుత్వ స్థలంలో పేదలకు ఇళ్ల పట్టాలిచ్చి ప్రభుత్వం రూ. 5 లక్షలు ఆర్థికసాయం అందించాలని కో రుతూ సీపీఐ (ఎం) నాయకులు బుధవారం కోరుట్లలో ప్రచారం నిర్వహించారు. ఇళ్లు జా గాలేని పేదలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

రాయికల్: మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీపీ కాటిపల్లి గంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు దళారుల చేతుల్లో మోసపోతున్నారని, వెంటనే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

నేడు ఫ్రెషర్స్ డే వేడుకలు

ఇబ్రహీంపట్నం: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఫ్రెషర్స్ డే వేడుకలను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సంజీవ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు అధికసంఖ్యలో పాల్గొనాలన్నారు.

స్కాలర్‌షిప్‌కు ఎంపిక

కోరుట్ల: పట్టణంలోని మాస్టో జూనియర్ కళాశాలకు చెందిన 39 మంది విద్యార్థులు నేషనల్ మెరిట్ స్కాలర్ షిప్‌కు ఎంపికైనట్లు కరస్పాండెంట్ ఆకుల రాజేశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికై న విద్యార్థులకు ఐదేళ్ల పాటు పై చదువుల కోసం సంవత్సరానికి రూ.70 వేల చొప్పున స్కాలర్‌షిప్ పొందుతారని ఆయన తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

క్రీడాకారులకు అభినందన

కోరుట్ల: పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ విద్యార్థులు గుండేటి ధనుష్, గంద్ర నరహరి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యారు. బుధవారం పాఠశాల ప్రిన్సిపా ల్ వెంకటేశ్, కరస్పాండెంట్ శ్రీనివాస్ విద్యార్థులు ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ఆచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జిల పాలన ఇంకెన్నాళ్లు ?

- ఏవో, ఎంఈవో, పశువైద్యాధికారి శాఖలకు ఇతర మండలాల అధికారులు
- ఏళ్లుగా ఇబ్బంది పడుతున్న ప్రజలు
- రెగ్యులర్ అధికారులను నియమించాలని విజ్ఞప్తి



మండల విద్యాధికారి కార్యాలయం

పెగడపల్లి: మండలంలోని కీలకమైన పలు శాఖలకు రెగ్యులర్ అధికారులు లేక ఇతర మండలాల అధికారులు ఇన్‌చార్జిలుగా వ్యవహరిస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండల వ్యవసాయాధికారి, పశువైద్యాధికారి, విద్యాధికారి పోస్టులు ఖాళీగా ఉంటున్నాయి. ఆయాశాఖల్లో ఇన్‌చార్జిలుగా నియమించిన అధికారులు ఇక్కడ పూర్తిస్థాయిలో పనిచేయలేక పోతుండటంతో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. ఇక్కడ ఏవోగా జగిత్యాల ఏవో, పశువైద్యాధికారిగా కొడిమ్యాల మండలం డబ్బుతిమ్మయ్యపల్లి పశు వైద్యాధికారిని, విద్యాశాఖలో మల్యాలలో ఉన్న ఎంఈవోకు బాధ్యతలు అప్పగించారు.

గాడి తప్పుతున్న విద్యా వ్యవస్థ..

మండలంలోని 23 గ్రామాల్లో 6 ప్రాథమికోన్నత, 23 ప్రాథమిక, 6 ఉన్నత పాఠశాలలతో పాటు కస్తూర్బా, ఆదర్శమోడల్ పాఠశాలలున్నాయి. వీటిలో సుమారు 2వేల మంది విద్యార్థులు ఉన్నారు. పాఠశాలలను పర్యవేక్షించే మండల విద్యాధికారి లేక విద్యావ్యవస్థ గాడి తప్పుతోందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు, ఉన్నత పాఠశాలల్లో పీజీ హెచ్‌ఎంలతో విద్యాధికారి పోస్టు ఏళ్ల నుంచి ఖాళీగా ఉంటున్నాయి. మల్యాల ఎంఈవో ఇక్కడ ఇన్‌చార్జి ఎంఈవోగా విధులు నిర్వహిస్తున్నారు. మూడు మండలాల బాధ్యతలు ఒక్కరికే అప్పగించడంతో ఏ ఒక్క మండలంలో పూర్తిస్థాయిలో పర్యవేక్షించలేకపోతున్నారన్న విమర్శలున్నాయి. ఇదే అదునుగా భావిస్తున్న కొందరు ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండా మొక్కుబడిగా విధులకు హాజరవుతున్నారన్న ఆరోపణలున్నాయి. వెంటనే కీలక శాఖలకు రెగ్యులర్ అధికారులను నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఏవోను నియమించాలి



మండలంలో 23 గ్రామాలుండగా 90 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. వివిధ పంటలు సాగు చేసే సమయంలో రైతులకు సలహాలు, సూచనలు అందించేందుకు వ్యవసాయాధికారి లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. రెగ్యులర్ ఏవోను నియమించాలి.

– తడుకమడ్ల భూమ్‌రెడ్డి, పెగడపల్లి

పశువైద్యాధికారి లేక తిప్పలు



ఇన్‌చార్జి పశువైద్యాధికారి అందుబాటులో లేకపోవడంతో సకాలంలో పశు వైద్య సేవలు అందడం లేదు. మండలంలో ఎక్కడా పశువైద్య ఉప కేంద్రాలు లేవు. మండల కేంద్రంలోని ప్రధాన పశువైద్యశాలకు వెళ్లాల్సిందే. ఇక్కడ డాక్టర్ అందుబాటులో లేకపోతే నాటువైద్యం చేయిస్తున్నారు.

– తవుటు గంగాధర్, నందగిరి

అవ్వా ఆశీర్వదించు..



రాయికల్‌లో బుధవారం రాత్రి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఓ వృద్ధురాలు ఆయన వద్దకు వచ్చి.. 'డాక్టర్ సాబ్ మీరు నాకు కంటి ఆపరేషన్ ఉచితంగా చేసినవ్.. నా దీవెన నీకు ఎప్పుడూ ఉంటుంది..' అనగానే సంజయ్ ఆమె నుంచి ఆశీర్వాదం తీసుకున్నారు. – రాయికల్

భర్తకు తోడుగా..



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి రాధిక

బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేసి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ సతీమణి రాధిక పట్టణంలోని 41వ వార్డులో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ప్రభుత్వ పథకాలు అందరికీ చేరాయని, సంజయ్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. ఆమె వెంట బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు. – జగిత్యాల

ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం

- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

సారంగాపూర్: కాంగ్రెస్ పార్టీ పొందుపర్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం కొక్కు గంగారాం ఆధ్వర్యంలో సారంగాపూర్‌కు చెందిన బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గోవర్దన్ శ్రీనివాస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ మెజార్టీతో గెలుపొందుతున్నారు. బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికలకు ముందు గృహలక్ష్మీ పథకాన్ని తెరమీదికి తీసుకువచ్చిందని, గడచిన పదేళ్ల పాలనలో గుర్తుకురాలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు కొక్కు గంగారాం, కోండ్ర రాంచంద్రారెడ్డి, వురుమల్ల లక్ష్మారెడ్డి, ఉదయ్‌కుమార్, సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు



బతుకమ్మలతో భోగ శ్రావణి, తదితరులు



బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు

రాయికల్: మండలంలోని విజడమ్ హైస్కూల్‌లో బుధవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం పండగ విశిష్టతపై వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి, బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సురతాని భాగ్యలక్ష్మీ, జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబారు కళావతి, సామల్ల సతీశ్, నరేశ్, స్కూల్ ప్రిన్సిపాల్ ఎద్దండి ముత్యంరాజు, కౌన్సిలర్ మ్యాకల అనురాధ పాల్గొన్నారు.

సంద్రాలపల్లిలో..

కొండగట్టు(చొప్పదండి): మండలంలోని సంద్రాలపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు బుధవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. అందంగా బతుకమ్మలు పేర్చి, ఆటపాటలతో ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఆదిరెడ్డి ఉపాధ్యాయులు స్వర్ణ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలతోనే గ్రామాల అభివృద్ధి



గ్రామస్తులతో మాట్లాడుతున్న భోగ శ్రావణి

రాయికల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలతోనే గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి అన్నారు. బుధవారం రాత్రి మండలంలోని అల్లీపూర్‌లో మాట ముచ్చట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని, రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏనుగు రవీందర్, నాయకులు కుమార్, తిరుపతి, శ్రీనివాస్, రాజేశ్, సురేశ్, రాము పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషిచేయాలి



ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

వెల్గటూర్: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్‌రెడ్డి అన్నారు. ఎండపల్లి మండలం గుల్లకోటలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, యూత్ అధ్యక్షుడు పూదరి రమేశ్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నూతన గ్రామ కమిటీతో పాటు యూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా బీసగోని సత్యం, ఉపాధ్యక్షులుగా గోనె సంతోష్, ప్రధాన కార్యదర్శిగా శంకరయ్య, కార్యదర్శిగా ఎస్.కె. అఫ్రోజ్, బీసీ సెల్ అధ్యక్షుడిగా బీసగోని అంజి, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా లింగయ్య, గ్రామ రైతు విభాగం అధ్యక్షుడిగా పొన్నం వెంకటేశ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా గోనె వెంకటేశ్, పొన్నం సత్యం, యూత్ కమిటీ అధ్యక్షుడిగా సురేశ్, ఉపాధ్యక్షుడిగా వంశీ, ప్రధాన కార్యదర్శిగా సురేశ్, కార్యదర్శులుగా రాజు, మహేశ్, యూత్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్లుగా పరమేశ్, తరుణ్‌ను నియమించినట్లు శైలేందర్‌రెడ్డి తెలిపారు.

ప్రత్యామ్నాయ పంటలపై దృష్టిసారించండి



డ్రాగన్ ఫ్రూట్ పంటను పరిశీలిస్తున్న అధికారులు

కోరుట్ల రూరల్ : రైతులు వరి, మొక్కజొన్న, మామిడి పంటలే కాకుండా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని కోరుట్ల డివిజన్ ఇన్‌చార్జి వ్యవసాయ అధికారి లావణ్య అన్నారు. మండలంలోని చిన్న మెట్‌పల్లి, మోహన్‌రావుపేట గ్రామాల్లో వరి, ఆయిల్‌పామ్, డ్రాగన్ ఫ్రూట్ పంటలను పరిశీలించారు. ప్రభుత్వం ఆయిల్‌పామ్ పంటకు రాయితీ అందిస్తుందన్నారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను పండించేందుకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తున్నట్లుతెలిపారు. డ్రిప్ ఇరిగేషన్, ఎరువులు, అంతర పంటల సాగుకు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగమణి, ఏఈవోలు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో శ్రమదానం



మొక్కలు నాటుతున్న విద్యార్థినులు

మెట్‌పల్లి: విద్యార్థులు సేవాభావాన్ని అలవర్చుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బూర్ల చంద్రశేఖర్ సూచించారు. బుధవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు మొక్కలు నాటారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు. ప్రోగ్రాం అధికారి వెంకయ్య, ఉపన్యాసకులు రాజేందర్, గట్టయ్య, అంజయ్య, గణేశ్, లక్ష్మీనర్సయ్య, భూలక్ష్మి, తదితరులున్నారు.

నాటుసారా తయారు చేస్తే చర్యలు

ధర్మపురి: నాటుసారా తయారు చేస్తే చర్యలుంటాయని జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐ అశోక్‌కుమార్ హెచ్చరించారు. పట్టణంలోని ఒడ్డెర కాలనీల్లో సీఐ ఆధ్వర్యంలో దాడులు చేశారు. 200 లీటర్ల గుడుంబా, బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు.

రంగారావుపేటలో బెల్ట్‌షాపులపై దాడులు

మెట్‌పల్లిరూరల్: మండలంలోని రంగారావుపేటలోని ఓ బెల్ట్‌షాపుపై పోలీసులు దాడి చేశారు. గ్రామానికి చెందిన అల్ల గణేశ్ బెల్ట్‌షాపు నిర్వహిస్తుండగా దాడి చేసి రూ.10వేల విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకుడిపై కేసు నమోదు చేశామని మెట్‌పల్లి ఎస్సై చిరంజీవి తెలిపారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తే చర్యలు

జగిత్యాలక్రైం: మద్యాన్ని అక్రమంగా విక్రయిస్తే చర్యలు తప్పవని రూరల్ ఎస్సై సదాకర్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలానికి చెందిన 35 మంది బెల్టుషాపు నిర్వాహకులను బుధవారం రూరల్ తహసీల్దార్ ముందు బైండోవర్ చేశారు. బైండోవర్‌ను అతిక్రమించి విక్రయాలు చేపడితే రూ.50 వేల జరిమానా లేదా ఆరునెలల జైలుశిక్ష పడుతుందని పేర్కొన్నారు.

వివాహితను వేధించిన వ్యక్తిపై కేసు

మెట్‌పల్లి రూరల్: మండలంలోని కేసీఆర్ తండాకు చెందిన ఓ వివాహితను వేధించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. గ్రామానికి చెందిన గుగ్లావత్ భాస్కర్ అనే వ్యక్తి గ్రామంలోని ఓ వివాహితను కొంతకాలంగా వేధిస్తున్నాడు. దీంతో సదరు మహిళ బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జగిత్యాలరూరల్ : జిల్లా కేంద్రంలోని టౌన్–1 పరిధిలోనిని 11 కేవీ ఫీడర్ ట్రాన్స్‌ఫార్మర్‌లో మరమ్మతుల కారణంగా టౌన్–1 పరిధిలో గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఏఈ అశోక్‌రెడ్డి తెలిపారు. బాలాజీ టాకీస్ ఎదురు సందిలో, పికప్ పాయింట్, ఎండీ.శంకర్ హాస్పిటల్, తక్షిల స్కూల్ నుంచి కృష్ణానగర్, వెంకటాద్రినగర్ ఏరియాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

ఇబ్రహీంపట్నం : మండలకేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద బుధవారం దుర్గాదేవి మండప నిర్మాణానికి సర్పంచ్ నేమూరి లత భూమిపూజ చేశారు. అనంతరం దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



విద్యార్థులను సన్మానిస్తున్న అధ్యాపకులు

సారంగాపూర్: బీర్‌పూర్ జూనియర్ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఎం.సంజీవ్, డి.అజయ్, బి.కార్తీక్, వి.అమల్, డి.విజయ్ కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్నిపథ్‌లో భాగంగా అగ్నివీర్‌కు ఎంపికకావడంతో వారిని కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. అధ్యాపకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ ఎదుట బైండోవర్

జగిత్యాలరూరల్: మండలంలోని బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్న ఐదుగురిని బుధవారం రూరల్ తహసీల్దార్ రాంమోహన్ ఎదుట బైండోవర్ చేసినట్లు జగిత్యాల ఎక్సైజ్ సీఐ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో బెల్ట్‌షాపులు, గుడుంబా విక్రయాలు చేపడితే చర్యలు తీసుకుంటామన్నారు.

మెట్‌పల్లిరూరల్: రానున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా పలువురిని బైండోవర్ చేసినట్లు మెట్‌పల్లి ఎస్సై చిరంజీవి తెలిపారు. బుధవారం మెట్‌పల్లి పట్టణానికి చెందిన నలుగురు, మండలంలోని పలు గ్రామాలకు చెందిన ముగ్గురిని తహసీల్దార్ శేఖర్ ఎదుట బైండోవర్ చేశామన్నారు. మొత్తం ఏడుగురిలో ఇద్దరు రౌడీషీటర్లు, ఇద్దరు సస్పెక్ట్ షీటర్లు, ముగ్గురు బెల్ట్ షాపు నిర్వాహకులు ఉన్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

- జిల్లా సంక్షేమాధికారి భాస్కర్



మాట్లాడుతున్న భాస్కర్

జగిత్యాల: బాల్య వివాహాలను అరికట్టాలని జిల్లా సంక్షేమాధికారి ఆడెపు భాస్కర్ అన్నారు. బుధవారం ఆనంద నిలయంలో బాలికల దినోత్సవం సందర్భంగా పిల్లలకు డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీడీపీవో వీరలక్ష్మి, ప్రిన్సిపాల్ షబానా, సూపర్‌వైజర్ మధుకుమార్, సాధికారత కో ఆర్డినేటర్ అశ్విని, తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్ : బాల్య వివాహాలను ప్రోత్సాహించవద్దని ప్రముఖ న్యాయవాదులు నల్ల రాజేందర్, ఎర్ర రమేశ్ పేర్కొన్నారు. మండలకేంద్రంలోని మోసూకల్‌లో నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు బాల్య వివాహాల నిషేధిత చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులపై జరిగే అత్యాచారాలను అరికట్టేందుకు సమష్టిగా కృషిచేయాలన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సాహించినవారిపై చర్యలు తీసుకుంటారన్నారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రి న్సిపాల్ ఎండీ.అలీమొద్దిన్, అధ్యాపకులు లచ్చిరాంనాయక్, నరేశ్, మురళి, సురేందర్, హేమంత్, భాగ్యలక్ష్మి, నవీన్, సాయిచందర్, సందీప్, రాధిక, నవీన్‌గౌడ్, ప్రవీణ్‌కుమార్, మహేశ్, నరేందర్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

చెక్‌పోస్టుల వద్ద నిఘా పెంచాలి



బోర్నపల్లిలో చెక్‌పోస్టుల వద్ద సూచనలు చేస్తున్న డీఎస్పీ

రాయికల్/సారంగాపూర్: ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా పెట్టాలని జగిత్యాల డీఎస్పీ వెంకటస్వామి సూచించారు. రాయికల్ మండలం బోర్నపల్లిలో పోలీసు శాఖ ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును బుధవారం రాత్రి ఆకస్మికంగా పరిశీలించారు. ఆయన వెంట రూరల్ సీఐ ఆరీఫ్ ఖాన్, ఎస్సై అజయ్ ఉన్నారు. అంతకుముందు డీఎస్పీ బీర్‌పూర్ మండలం కమ్మునూర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును సందర్శించారు. రశీదు లేని వస్తువులు, నగదు సీజ్ చేయాలని సిబ్బందికి సూచించారు. జగిత్యాల రూరల్ సీఐ ఆరీఫ్‌అలీ ఖాన్, సారంగాపూర్, బీర్‌పూర్ ఎస్సైలు తిరుపతి, గౌతంపవార్ ఉన్నారు.

మల్యాల: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని రాజారం గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కాలువ వద్ద, బల్వంతాపూర్ శివారులోని జేఎన్‌టీయూ అడ్డరోడ్డు వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. బుధవారం సీఐ బిల్లా కోటేశ్వర్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. మండల తహసీల్దార్ మునీందర్, ఆర్ఐ, పోలీసులు చెక్‌పోస్టులను సందర్శించారు.

ఇబ్రహీంపట్నం : గోదూర్ శివారులో ఎన్నికల ఫ్లయింగ్‌స్క్వాడ్ బృందం వాహనాల తనిఖీ చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా నగ దు, మద్యం రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

కార్యదర్శులతో సమావేశం

ఇబ్రహీంపట్నం : ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ఎన్నికల నియమావళి పాటించాలని ఎంపీడీవో ప్రభు సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల పంచాయతీల కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో రాజకీయ నాయకుల ప్రచారానికి సంబంధించి గోడలపై వాల్ రైటింగ్‌లు చెరిపివేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో కృపాకర్, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

బహుమతుల అందజేత



ఇబ్రహీంపట్నం : యువత క్రీడల్లో రాణించాలని బీఆర్‌ఎస్ కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మండలకేంద్రంలోని మినీస్టేడియంలో సంజయ్ అన్న క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా చివరి రోజు విన్నర్‌గా కోరుట్ల ఎమ్‌స్టార్, రన్నర్‌గా మెట్‌పల్లి ఎంసీఏ గెలుపొందారు. విన్నర్‌గా గెలుపొందిన జట్టుకు రూ. 35వేల నగదుతో పాటు కప్పును, రన్నర్‌గా గెలుపొందిన మెట్‌పల్లి ఎంసీఏకు రూ. 15వేల నగదుతో పాటు కప్ అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నేమూరి లత, ఉపసర్పంచ్ రాంరెడ్డి, మండల కో ఆప్షన్ స భ్యుడు ఎలేటి చిన్నారెడ్డి, ఎంపీటీసీ రాములు, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రెబ్బటి రాజేందర్ యాదవ్, నాయకులు జేడీ సుమన్, మోహన్, నరేశ్, శ్రీనివాస్, గణేశ్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.